నిబంధనలు పాటిస్తేనే అనుమతులు

వరంగల్, జనవరి 30: భవన నిర్మాణదారులు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తేనే అనుమతులు మంజూరు చేస్తామని గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే అన్నారు. గురువారం నగరంలోని పలు ప్రాంతాల్లో లే అవుట్లు, భవన నిర్మాణ అనుమతుల కోసం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అమ్మవారిపేట, మడికొండ, వడ్డేపల్లిలో భవన నిర్మాణాల అనుమతులను పరిశీలించారు. నిబంధనలు విధిగా పాటించాలనారు.

బల్దియాలో గాంధీకి నివాళి

వరంగల్, జనవరి 30: వరంగల్ గ్రేటర్ కార్పొరేషన్ కౌన్సిల్ హాలులో మహాత్మాగాంధీ 77వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా బల్దియా అదనపు కమిషనర్ జోనా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్, జేఏవో సరిత, జగదీశ్వరి, సూపరిటెండెంట్లు బాకం సంతోష్‌కుమార్, దేవేందర్, రవి, రామకృష్ణ పాల్గొన్నారు.

మద్దతు ధరతో కొనుగోలు చేస్తాం

కాశీబుగ్గ, జనవరి 39: నాణ్యమైన పత్తిని సీసీఐ ద్వారా మద్దతు ధరతో సీజన్ చివరి వరకూ కొనుగోలు చేస్తామని చీఫ్ జనరల్ మేనేజర్ అర్జున్ దావే తెలిపారు. సీసీఐ కొనుగోలు సెంటర్లను ఎత్తివేస్తారనే వదంతులను నమ్మొద్దన్నారు. వివరాలకు సీసీఐ సెంటర్ వాట్సాప్ నంబర్ 7718955728లో సంప్రదించాలని కోరారు.

ఉపాధ్యాయులకు శిక్షణ

కరీమాబాద్, జనవరి 30: జిల్లాలోని ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు 'కెరీర్ గైడెన్స్ కౌన్సెలింగ్'పై రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుమన్‌తేజ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపాలన్నారు. పదో తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు.

ఆర్టీసీ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా వేణు

నర్సంపేట, జనవరి 30: ఆర్టీసీ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా నర్సంపేట మండలం గురిజాలకు చెందిన గొలనకొండ వేణు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జనగామ జిల్లాకేంద్రంలో జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వేణును ఆర్టీసీ ఉద్యోగులు, గ్రామ పెద్దలు అభినందించారు.

పోలీసులకు జక్రియా ఫిర్యాదు

ఖిలావరంగల్, జనవరి 30: బిర్యానీ సెంటర్‌తో కుటుంబాన్ని పోషించుకుంటున్న తనపై ఉగ్రవాదినని ముద్రవేసి కొన్ని సామాజిక, ప్రచార మాధ్యమాల్లో ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎండీ జక్రియా మిల్స్‌కాలనీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కొన్ని న్యూస్ చానల్స్ తప్పుడు ప్రచారం చేసి తన కుటుంబాన్ని ఇబ్బందులకు గురి చేశాయన్నారు. సమాజంలో తన పరువు ప్రతిష్టలకు భంగం కలిగించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

నెక్కొండ: గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సూరయ్య, సొసైటీ చైర్మన్ రాము

దుగ్గొండి: మండలంలోని రేబల్లె గ్రామంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కరీమాబాద్: వరంగల్ స్టేషన్‌రోడ్డులో గాంధీ విగ్రహానికి వినతిపత్రం నన్నపునేని

నర్సంపేట: పట్టణంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

మహాత్మా.. కాంగ్రెస్ కళ్లు తెరిపించు

- ఇచ్చిన హామీలు నెరవేర్చాలని గాంధీకి వినతి
- హామీలు అమలు చేసే వరకూ పోరాటం
- 420 హామీలతో అధికారం చేపట్టి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్
- తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్
- ప్రజల పక్షాన ఊరూరా నిరసన కార్యక్రమాలు

ఖానాపురం: బుధరావుపేటలో మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కరీమాబాద్, జనవరి 30: గత అసెంబ్లీ ఎన్నికల ముందు 420 హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన కాంగ్రెస్.. ఒక్క హామీ కూడా అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నదని బీఆర్ఎస్ నేతలు ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేలా చూడాలని కోరుతూ గాంధీ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు గురువారం మహత్ముడి విగ్రహాలకు వినతిపత్రాలు అందించి నిరసన తెలిపారు. వరంగల్ స్టేషన్‌రోడ్డులోని మహాత్మాగాంధీ విగ్రహానికి వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నేతలు వినతిపత్రం అందజేశారు. అనంతరం నన్నపునేని మాట్లాడుతూ అమలుకు సాధ్యం కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకూ ప్రజల పక్షాన బీఆర్ఎస్ నేతృత్వంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. 420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 420 రోజులు గడిచిన సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన చెప్పారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రమేశ్‌బాబు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

దద్దమ్మ కాంగ్రెస్‌కు దారి చూపించు..

సంగెం/నర్సంపేట: హామీలు అమలు చేయని దద్దమ్మ కాంగ్రెస్‌కు దారి చూపింపు మహాత్మా అని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నేతలతో కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, పసునూరి సారంగపాణి, గూడ సుదర్శన్‌రెడ్డి, సాగర్ రెడ్డి, వేల్పుల కుమారస్వామి, మాజీ సర్పంచ్ గుండేటి బాబు, పులి వీరస్వామిగౌడ్, బుక్క మల్లయ్య, కుమారస్వామి, సదానందం, గోవర్ధన్ గౌడ్, సమ్మయ్యయాదవ్, కొనుకటి మొగిలి, బుచ్చానాయక్, మేరుగు వీరేశం, యుగేంధర్ పాల్గొన్నారు. అలాగే, ఆరు గ్యారెంటీలపై బీఆర్ఎస్ నాయకులు అడుగడుగునా కాంగ్రెస్‌ను నిలదీశారు. ప్రభుత్వ పని తీరును ఎండగడుతూ పట్టణంలో గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు నల్లా మనోహర్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజ్, మాజీ కౌన్సిలర్లు బండి రమేశ్, పాషా, మండల శ్రీనివాస్, దేవోజు తిరుమల-సదానందం, నాయకులు నాగిశెట్టి ప్రసాద్, సుధాకర్‌రెడ్డి, రాంబాబు, వేణు, చందు, ప్రవీణ్, కరుణాకర్, స్వామి, నాగిరెడ్డి, సారంగం, యాదగిరి, సాలయ్య, సాంబయ్య, రఘు, అనిల్, ప్రసాద్, వెంకటేశ్వర్లు, హేమంత్, రవీందర్ పాల్గొన్నారు. అలాగే, దాసరిపల్లిలో జరిగిన కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కోమాండ్ల జయ-గోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వల్గుబెల్లి రంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ వల్లుబెల్లి విజయ-ప్రతాప్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ తిరుపతి, క్లస్టర్ ఇన్‌చార్జీలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

హస్తం పార్టీకి గుణపాఠం తప్పదు

నెక్కొండ/దుగ్గొండి/ఖానాపురం: నెక్కొండలో గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, సొసైటీ చైర్మన్ మారం రాము ఆధ్వర్యంలో పార్టీ నాయకులు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం వస్తే రైతులకు ఏటా రూ. 15 వేల పెట్టుబడి సాయం అందిస్తామని చెప్పి ఇప్పుడు రూ. 12 వేలు అంటూ మాట మార్చారని విమర్శించారు. అలాగే, రైతు భరోసాపై కాలయాపన చేస్తుండడంతో రాష్ట్రంలో ఇప్పటికి వరకు 412 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లావుడ్యా సరోజనా హరికిషన్, సొసైటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొణిజేటి భిక్షపతి, మండల నాయకులు ఈదునూరి యాకయ్య, మాజీ సర్పంచ్ బదావత్ రవి, లింగాల విజయా వెంకన్న, మాజీ ఉప సర్పంచ్ వీరభద్రయ్య, కృష్ణారావు, బీ రాజు, ఈ శ్రీనాథ్ పాల్గొన్నారు. దుగ్గొండి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో మండలంలోని రేబల్లె గ్రామంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్నం మొగిలి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మేరుగు రాంబాబు, మాజీ సర్పంచ్ బొమ్మగాని వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ కొల్లూరి మోహన్‌రావు, నాయకులు కామిశెట్టి ప్రశాంత్, గుండెకారి రవీందర్, కూస రమేశ్, వెంకన్న, పార్టీ గ్రామ అధ్యక్షులు, నాయకలు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిపించి ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేలా చూడాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు ఖానాపురం మండలంలోని బుధరావుపేటలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంటకనర్సయ్య మాట్లాడుతూ రైతులకు ఇప్పటివరకు రైతు భరోసా ఇవ్వలేదని, రుణమాఫీ 30 శాతమే చేసిందని, సన్న ధాన్యానికి బోనస్ బోగస్‌గా మారిందని విమర్శించారు. ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామీనాయక్, మాజీ ఎంపీపీ ప్రకాశ్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, సంఘాల నేతలు పాల్గొన్నారు.

రాయపర్తి: మండలకేంద్రంలో..

గాంధీజీకి వినతుల వెల్లువ..

నల్లబెల్లి/రాయపర్తి/వర్ధన్నపేట/చెన్నారావుపేట/మట్టెవాడ: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ గాంధీ విగ్రహానికి నల్లబెల్లి మండలం రేలకుంటలోని బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి గండు శ్రీధర్, మాజీ సర్పంచ్‌లు సిద్దూరి రత్నాకర్‌రావు, కందకట్ల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ సారయ్య, నాయకులు నాగంపెల్లి కిరణ్‌కుమార్, మేడిపల్లి వెంకట్రాజు, కిష్టోజు బ్రహ్మచారి, తిరుపతిరావు, జంగిలి రాజు, కొల్లూరి శంకరయ్య, బోయిని సదయ్య, భిక్షపతి, పార్టీ రేలకుంట గ్రామ అధ్యక్షుడు జునూరి అశోక్ పాల్గొన్నారు. రాయపర్తిలోని బీఆర్ఎస్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి మండలాధ్యక్షుడు నర్సింహానాయక్ సారథ్యంలో జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి, మండల నాయకులు రంగు కుమార్, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, చెవ్వ కాశీనాథం, కుందూరు యాదగిరిరెడ్డి, గజవెల్లి ప్రసాద్, యూసఫ్, తాళ్లపల్లి సంతోష్‌గౌడ్, ఎల్లస్వామి, భూక్యా శ్రీనివాస్, ఉపేందర్, ఉమాకాంత్ వినతిపత్రం అందజేశారు. అలాగే, మాజీ ఎంపీపీ అప్పారావు, మాజీ జడ్పీటీసీ భిక్షపతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుమారస్వామి నేతృత్వంలో వర్ధన్నపేట మండలంలోని ఇల్లందలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన తెలిపారు. నాయకులు సుంకరి సాంబయ్య, గొడిశాల శ్రీనివాస్, ఎలేందర్‌రెడ్డి, అంజన్‌రావు, కుమారస్వామి, వేణుగోపాల్‌రావు, ఎల్లస్వామి, యాదగిరి, బాలరాజు, రాజు, సోడెం నాగయ్య, స్వామి పాల్గొన్నారు. అంతేకాకుండా చెన్నారావుపేట మండలం పాపయ్యపేటలోని గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ మండల నాయకులు బుర్ర సుదర్శన్‌గౌడ్, బోడ మురళీనాయక్, బర్ల యాకయ్య, కట్టయ్య, భాస్కర్, వీరస్వామి, శ్రీను, ప్రభాకర్ వినతిపత్రం ఇచ్చి నిరసన తెలిపారు. వరంగల్ 29వ డివిజన్‌లో గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ వినతిపత్రం ఇచ్చారు. పార్టీ డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్, నాయకులు మహ్మద్ జావిద్, మాల్వ రాజు, మార్త కిరణ్, సూరం గోపి, ముత్యాల మహేందర్, మార్త కిరణ్, తేజ, సాయి, మనీ పాల్గొన్నారు.

నల్లబెల్లి: రేలకుంట గ్రామంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వర్ధన్నపేటలో గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

చెన్నారావుపేట: పాపయ్యపేటలో గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నేతలు



మట్టెవాడ: వరంగల్ 29వ డివిజన్‌లో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **JANIMIYA MOHAMMAD** S/o **MOHAMMAD SAHEB HUSSAIN,** Age: 38, Occu : Coolie, R/o, H.No. 5-7-113, Lashkar Bazar, Near Gayatri Bank, Hanumakonda Mdl, Hanumakonda Dist. T.G. Changed my daughter name as **GOUSIYAA MOHAMMAD** instead of **MOHAMMAD GOUSIYAA** for all purposes.

CHANGE OF NAME

*I, FAZULATH BEGUM (Old Name) R/o. H.No. 14-8-101, Nizampura, Charbouli, Warangal City & Dist-506002. Telangana State, have Changed my name from FAZULATH BEGUM to **FAZEELATH FATHIMA** (New Name) W/o.**MUZAFFAR HUSSAIN K.**

NTW-6548

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా అజయ్

నర్సంపేట, జనవరి 30: పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నర్సంపేట పట్టణానికి చెందిన గుర్రం అజయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఖమ్మం జిల్లాకేంద్రంలో రెండు పీడీఎస్‌యూ విలీన సభలో భాగంగా నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ అజయ్ కృతజ్ఞతలు తెలిపారు.

ఫిర్యాదుల బాక్స్‌ను ఓపెన్ చేస్తున్న తహసీల్దార్

ఫిర్యాదు పెట్టెల పరిశీలన

సంగెం, జనవరి 30: ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకు ఏర్పాటు చేసిన ఫిర్యాదు బాక్స్‌లను గురువారం తహసీల్దార్ రాజ్‌కుమార్ ఓపెన్ చేశారు. మండలకేంద్రంలోని ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్, కేజీబీవీ, గవిచర్లలోని మోడల్ స్కూల్‌లో ఫిర్యాదుల పెట్టెలను తెరిచి, అందులోని ఫిర్యాదులను కలెక్టర్‌కు పంపించినట్లు తహసీల్దార్ రాజ్‌కుమార్ తెలిపారు. వసతి గృహాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని వార్డెన్లను ఆదేశించారు.

బాధితుడికి చల్లా ధర్మారెడ్డి పరామర్శ

సంగెం, జనవరి 30: మండలకేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కోడూరి సదయ్యను గురువారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. సదయ్య కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అలాగే, సంగెం మాజీ ఎంపీపీ కందకట్ల కళావతి అత్త లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందగా, ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చల్లా వెంట నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, పసునూరి సారంగపాణి, గూడ సుదర్శన్‌రెడ్డి, సాగర్‌రెడ్డి, గుండేటి బాబు, సుతారి బాలకృష్ణ, గోవర్ధన్‌గౌడ్, వేల్పుల కుమారస్వామి, బుక్క మల్లయ్య, చందు ఉన్నారు.

సదయ్యను పరామర్శిస్తున్న ధర్మారెడ్డి

విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగాలి

గీసుగొండ, జనవరి 30: విద్యార్థులు చదవుతోపాటు సత్ప్రవర్తనతో మెలగాలని ఆస్మాన్ ఫౌండేషన్ కౌన్సిలర్ నానాజీ అన్నారు. మండలంలోని కోనాయిమాకుల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సత్ప్రవర్తనపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉన్న ఆలోచనలు కలిగి ఉండాలన్నారు. ఇంటర్ మార్కులు భవిష్యత్‌కు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ప్రిన్సిపాల్ కరుణాకర్, నార్కోటిక్ ప్రోగ్రాం ఆఫీసర్ మహేందర్, అధ్యాపకులు శ్రీనివాస్, జ్యోతి, సురేందర్ ప్రసాద్ పాల్గొన్నారు.

పోలీస్ శాఖ ప్రతిష్ట పెంచేలా పని చేయాలి

కరీమాబాద్, జనవరి 30: సిబ్బంది పోలీస్ శాఖ ప్రతిష్ట పెంచేలా పని చేయాలని పోలీస్ ట్రైనింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పూజ అన్నారు. మామునూరులోని పోలీస్ శిక్షణ కళాశాలలో గురువారం పోలీస్ కానిస్టేబుళ్ల శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. సిబ్బంది శిక్షణను వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆశయాలకనుగుణంగా పని చేయాలని సూచించారు.

బాధిత కుటుంబానికి సరుకుల పంపిణీ

రాయపర్తి, జనవరి 30: మండలంలోని కొత్తూరులో ఇటీవల మృతి చెందిన బోనగిరి చంద్రయ్య కుటుంబానికి బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి చేయూత నిచ్చారు. ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా బీఆర్ఎస్ నేతలు, ఫౌండేషన్ ప్రతినిధులతో మృతుడి కుటుంబానికి గురువారం 50 కేజీల బియ్యం, వంట నూనెతోపాటు నిత్యావసర సరుకులు అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రంగు కుమార్, గజవెల్లి ప్రసాద్, యూసఫ్, కందికట్ల స్వామి, తాళ్లపల్లి సంతోష్ గౌడ్, పీ వేణు, చందు రామ్‌యాదవ్, ఎల్ల స్వామి, కందికట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడికి సన్మానం

రాయపర్తి, జనవరి 30: హైదరాబాద్‌లోని గచ్చిబౌళి స్టేడియంలో జరుగుతున్న 7వ పారా అథ్లెటిక్ చాంపియన్‌షిప్ క్రీడా పోటీలకు మండలంలోని కాట్రపల్లికి చెందిన డిసెబుల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు మహ్మద్ యాకూబ్‌పాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు యాకూబ్‌పాషాను ఘనంగా సన్మానించారు.

పాఠశాలకు ప్యూరీఫయర్ అందజేత

గీసుగొండ, జనవరి 30: శాయంపేట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్‌కు ఐడీబీఐ బ్యాంకు హనుమకొండ బ్రాంచ్ పబ్లిక్ రిలేషన్ మేనేజర్ దాడి విజయ్ గురువారం రూ. 60 వేల విలువైన వాటర్ ప్యూరీఫయర్‌ను తన సొంత ఖర్చులతో కొనుగోలు చేసి అందించారు.

పట్టణంలో సమస్యలపై దృష్టి సారించాలి

అదనపు కలెక్టర్ సంధ్యారాణి

మున్సిపల్ అధికారులతో సమీక్షిస్తున్న అదనపు కలెక్టర్

వర్ధన్నపేట, జనవరి 30: పట్టణంలో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని అదనపు కలెక్టర్, వర్ధన్నపేట మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి జీ సంధ్యారాణి సూచించారు. వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయంలో గురువారం అధికారులతో ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా పట్టణ వివరాలు, సమస్యలను అధికారుల ద్వారా సమగ్రంగా తెలుసుకున్నారు. సమస్యలను గుర్తించి పరిష్కరించేలా అధికారులు పని చేయాలని సూచించారు. వచ్చే వేసవిలో పట్టణంలో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. పన్ను వసూళ్ల లక్ష్యాన్ని అధికారులు చేరుకోవాలన్నారు. అనంతరం ఆమె పట్టణంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి, విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సుధీర్‌కుమార్, ఎంపీడీవో వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బందికి దుస్తుల పంపిణీ

దుస్తులు అందజేస్తున్న దాతలు

నర్సంపేట, జనవరి 30: తమ పిల్లల ప్రతి పుట్టిన రోజు సందర్భంగా దుస్తుల పంపిణీకి దంపతులు శ్రీకారం చుట్టారు. గురిజాలకు చెందిన గొలనకొండ వేణు-చైతన్య దంపతులకు ముగ్గురు సంతానం. తన కుమారుడు అర్జున్ పుట్టిన రోజు సందర్భంగా జీపీ సిబ్బందికి గురువారం గ్రామపెద్దల సమక్షంలో శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణలో దుస్తులు అందించారు. అనంతరం జీపీ సిబ్బందిని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా దంపతులు మాట్లాడుతూ తమ పిల్లల ప్రతి పుట్టిన రోజుకు జీపీ సిబ్బందికి కానుకలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో జీపీ సిబ్బంది కడగండ్ల నర్సయ్య, కుమ్మరికుంట్ల సదానందం, పామునూరి రవి, ఆముదాల రాంబాబు, దౌడు పద్మ, చిర్ర కళమ్మ, రేణుక, లత, గణేశ్ పాల్గొన్నారు.

ఎంజీఎం దవాఖానలో గుండె వైద్య శిబిరం

మాట్లాడుతున్న డాక్టర్ సాంబశివరావు

కరీమాబాద్, జనవరి 30: హైదరాబాద్ అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో వరంగల్ ఎంజీఎంహెచ్ డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్‌లో గురువారం ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ పిల్లల్లో వచ్చే గుండె వ్యాధులను డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ ద్వారా ముందుగా గుర్తించి వైద్య పరీక్షలు లేదా ఆపరేషన్ చేయిస్తే పిల్లల భవిష్యత్‌కు బాటలు వేయొచ్చన్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా దాదాపు 218 మంది పిల్లలకు గుండె వ్యాధి పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. అవసరమైన వారికి త్వరలోనే హైదరాబాద్‌లో ఆపరేషన్లు చేస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ఎంజీఎం సిబ్బంది పాల్గొన్నారు.

డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి బదిలీ

వరంగల్, జనవరి 30: గ్రేటర్ కార్పొరేషన్ కాశీబుగ్గ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలోకి బల్దియా ప్రధాన కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ప్రసన్నరాణి వచ్చారు. అయితే, ఇటీవల కొత్తగా ఏర్పాటైన స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీ ఇన్‌చార్జి బాధ్యతలను కృష్ణారెడ్డికి అప్పగించిన విషయం తెలిసిందే.

ఉరేసుకొని యువకుడి మృతి

వికాస్(ఫైల్)

కాశీబుగ్గ, జనవరి 30: ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన వరంగల్ 14వ డివిజన్ ఎస్ఆర్‌నగర్‌లో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. ఖిలావరంగల్ మండలం గాడిపెల్లికి చెందిన కత్తెరపల్లి వికాస్(35) ఎస్ఆర్‌నగర్‌కు చెందిన సంధ్యను వివాహం చేసుకున్నాడు. కొద్ది రోజులుగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. టాటా ఏస్ డ్రైవర్‌గా పనిచేస్తున్న వికాస్ ఏడాది నుంచి ఎస్ఆర్‌నగర్‌లో ఉంటున్నాడు. బుధవారం కూడా ఇద్దరి మధ్య గొడవలు జరగడంతో గురువారం తెల్లవారుజామున ఇంట్లో అ